# ఎన్యు మరేషన్ ఫాం నింపక పోతే ఓటు రద్దయ్యే ప్రమాదం




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 12 జూలై 2026 పేజీలు : 8




## భూముల రీ-సర్వేను పారదర్శకంగా
# నిర్వహించాలి



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

## ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యం



బాసర జోన్ డీఐజీ ఆర్. భా స్కరన్ ఐపీఎస్

సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని నేరాలను ముందస్తుగా అరికట్టాలి

బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, ప్రో-యాక్టివ్ పోలీ సింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగిస్తూ విద్వేష పూరిత ప్రచారాన్ని అరికట్టాలి

ప్రతి ఎస్‌హెచ్‌ఓ నాయకత్వ లక్షణాలతో పనిచేసి నేరని యంత్రణలో తనదైన ముద్ర




# కాగితపు సంచుల వాడకం పర్యావరణ పరిరక్షణకు సంకేతం

ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించడంలో కాగితపు సంచుల వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ప్రతి సంవత్సరం జూలై 12న ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం జరుపుకోవడం ద్వారా ప్రజల్లో పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. కాగితపు సంచుల చరిత్ర 19వ శతాబ్దానికి చెందినదని ఆయన తెలిపారు. 1852లో అమెరికాకు చెందిన ఫ్రాన్సిస్ వోల్ కాగితపు సంచుల తయారీకి యంత్రాన్ని రూపొందించి వాటి ఉత్పత్తిని వేగవంతం చేశారని వివరించారు. అనంతరం 1868లో మార్గరెట్ ఈ. నైట్ సమతల అడుగుభాగం కలిగిన కాగితపు సంచులను రూపొందించడం ద్వారా వాటి వినియోగం మరింత విస్తరించిందని, ఆమెను “కాగితపు సంచుల తల్లి”గా గుర్తిస్తారని తెలిపారు .ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుందని, ప్లాస్టిక్ సంచులు సహజంగా కరిగిపోవడానికి వందల సంవత్సరాలు పట్టడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. జలచరాలు, పశుపక్షులు ప్లాస్టిక్ వల్ల ప్రాణాలు కోల్పోతుండగా, ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల విడుదలయ్యే విషవాయువులు మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో పారదర్శకతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది కాంగ్రెస్ హెచ్చరిక**

**ఆధారాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలి..**

**బీఆర్ఎస్ బహిరంగ చర్చకు వస్తే సిద్ధం: మంద తిరుమలరెడ్డి**



**మందమర్రి టౌన్, జూలై 11 (ప్రజా జ్యోతి):** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే సహించబోమని కాంగ్రెస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు మంద తిరుమలరెడ్డి హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ చేపడుతోందని ఆయన స్పష్టం చేశారు. శనివారం మందమర్రి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో ఎక్కడైనా అవకతవకలు జరిగాయని ఎవరైనా భావిస్తే రాజకీయ విమర్శలకు దిగకుండా సంబంధిత అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల్లో అయోమయం సృష్టించే విధంగా బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ తమ రాజకీయ ఉనికిని చాటుకునేందుకు ఇలాంటి ఆరోపణలకు పాల్పడుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీని పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని, అర్హత ప్రమాణాల ప్రకారమే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు న్యాయం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో మందమర్రి అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించిన ఆయన, ప్రస్తుతం మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సుమారు రూ.60 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేయకుండా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. అవాస్తవ ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు ఇకపై ఫలించవని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మందమర్రి అభివృద్ధి పనులపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. నిరాధార ఆరోపణలు కాకుండా ఆధారాలతో చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు లక్ష్మణ్ పట్టణ మాజీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నామని ముత్తయ్య. వేణుగోపాల్.ఎండి పాషా, ఎండి ఇసాక్ ,దుర్గం ప్రభాకర్, వనం నరసయ్య, మంకు రమేష్. చిప్పకుర్తి శశిధర్, గడ్డం రజిని,కవిత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులను తెలంగాణ ఉద్యమకారులుగా అధికారికంగా గుర్తించాలి

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య**

**నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం**



**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నేడు (ఆదివారం) మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న సీఎంఆర్ షాపింగ్ మాల్ పై అంతస్తులోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన 38 రోజుల సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులను తెలంగాణ ఉద్యమకారులుగా అధికారికంగా గుర్తించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా శాఖ తరఫున ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఉద్యమకారులుగా గుర్తింపు కల్పించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరనున్నట్లు వివరించారు . ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై ఐక్యతను చాటాలని గజెల్లి వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన "జై తెలంగాణ", "సింగరేణి అమరవీరులకు జోహార్లు", "వర్ధిల్లాలి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత" అంటూ నినదించారు.

## విద్యార్థుల ఔదార్యం.. బహుమతి డబ్బుతో పాఠశాలకు బీరువా

**టీజీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో ప్రతిభకు నగదు ప్రోత్సాహం**

**ఆరుగురు మెరిట్ విద్యార్థులకు రూ.30 వేల బహుమతులు**




**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** ప్రతిభను ప్రోత్సహిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా సమాజానికి ఆదర్శంగా నిలుస్తారనే విషయాన్ని టీజీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల, జూనియర్ కళాశాల (బాలురు), మంచిర్యాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. ప్రతిభకు అందిన నగదు బహుమతిలో కొంత భాగాన్ని పాఠశాల అభివృద్ధికి విరాళంగా అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. రెండో శనివారం సందర్భంగా నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో మార్చి--2026 ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో 550కు పైగా మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కళాశాల హౌస్ మాస్టర్లు కే. సంతోష్ గౌడ్ (పీజీటీ తెలుగు), కే. రాజేశ్వర్ (పీజీటీ ఫిజికల్ సైన్స్) సంయుక్తంగా ఒక్కో విద్యార్థికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.30 వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుమ్మరి మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కీలకమని అన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ఎన్. విఘ్నేష్ (568), ఏ. సాయి చరణ్ (562), కే. జస్వంత్ (559), ఎం. సాయిరాం (556), డి. ప్రసన్నరాజ్ (552), సీహెచ్. విష్ణు (551) మార్కులు సాధించి నగదు పురస్కారాలు అందుకున్నారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**బహుమతిలో భాగం.. పాఠశాలకు కానుక.....**

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంశం విద్యార్థుల ఔదార్యం. నగదు బహుమతులు అందుకున్న ఆరుగురు విద్యార్థులు తమకు వచ్చిన మొత్తంలో నుంచి ఒక్కొక్కరు రూ.1,000 చొప్పున స్వచ్ఛందంగా విరాళంగా అందించారు. ఆ మొత్తంతో పాఠశాల అవసరాల కోసం ఒక బీరువాను కొనుగోలు చేసి యాజమాన్యానికి బహూకరించారు. విద్యార్థుల ఈ సేవాభావాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అతిథులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ కే. మహేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నగదు బహుమతులు ప్రకటించిన హౌస్ మాస్టర్లు కే. సంతోష్ గౌడ్, కే. రాజేశ్వర్లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ కే. రమేష్, పదో తరగతి ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొరగారిపల్లెలో ఓటర్లకు కాంగ్రెస్ అవగాహన



**జైపూర్, జూలై 11 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని ఇందారం గ్రామపంచాయతీ పరిధిలోని దొరగారిపల్లెలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగిన కాంగ్రెస్ నాయకులు ఓటర్లను కలిసి, ఓటరు జాబితాలో పేరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను పూర్తిచేసి ఈ నెల 24వ తేదీలోగా సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకొని సకాలంలో సవరణలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వర్మని నవీన్, చెన్నూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అసంపెల్లి శ్రీకాంత్ పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కీలకమని నాయకులు పేర్కొన్నారు.

# పార్టీస్వామ్యం వద్దు.. బీసీ రాజ్యాధికారం ముద్దు

తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది పేరం అలేఖ్య



**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** దేశంలో 75 సంవత్సరాలుగా కొనసాగుతున్న పార్టీల రాజకీయాల కారణంగా ప్రజాస్వామ్యం పేరుకే పరిమితమైందని, బీసీలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం దక్కడం లేదని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది పేరం అలేఖ్య విమర్శించారు. ఆమె మాట్లాడుతూ, పార్టీ టికెట్ నుంచి మంత్రి పదవి వరకు కుటుంబ రాజకీయాలు, ధనబలం ప్రధాన ప్రమాణాలుగా మారాయని, దీంతో అర్హత, సామర్థ్యం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులకు అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు జనాభాలో సుమారు 52 శాతం ఉన్నప్పటికీ, శాసనసభలో వారి ప్రాతినిధ్యం సుమారు 15 శాతానికే పరిమితమైందని, రాష్ట్ర మంత్రివర్గంలోనూ బీసీలకు తగిన స్థానం లభించడం లేదని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగాలు, వ్యవసాయం, రాజకీయాలు తదితర అన్ని రంగాల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో తమ ప్రధాన నినాదం "పార్టీస్వామ్యం వద్దు.. బీసీ రాజ్యాధికారం ముద్దు" అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం బీసీలకు రాజకీయ అధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు డిమాండ్లను ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల ముందుంచారు. పార్టీ వ్యవస్థలోనే రిజర్వేషన్ విధానం అమలు చేసి, ఎన్నికల టికెట్ల కేటాయింపులో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వంటి అత్యున్నత పదవుల్లో బీసీ నాయకులకు అవకాశాలు కల్పించాలని, సామాజిక న్యాయం సాధనకు బీసీ రాజ్యాధికారాన్ని స్థాపించే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటూ, అధికార భాగస్వామ్యం కల్పించే సమయంలో విస్మరిస్తున్నాయని ఆరోపించిన అలేఖ్య, ఈ పరిస్థితిని ఇకపై సహించబోమని హెచ్చరించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధన కోసం బీసీ సమాజం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తుందన్నారు .

# మంచిర్యాలలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా అధికారులు అదనపు బీఎల్ఓలను నియమించాలి

### మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గం లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఆశించిన వేగంతో సాగడం లేదని, జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కోరారు. మంచిర్యాలలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . జూలై 8 నాటికి బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఎన్యూమరేషన్ పత్రాలను 99 శాతం పంపిణీ చేసినట్లు నివేదికలు ఉన్నప్పటికీ, వాటి స్వీకరణ మాత్రం చాలా తక్కువగా ఉందని అన్నారు. 2002 ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లు లేదా వారి కుటుంబ సభ్యులకు తమ ఓటు వివరాలు గుర్తించడంలో అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాంటి వారికి బీఎల్ఓలు ప్రత్యేక చొరవ తీసుకుని ఎన్యూమరేషన్ పత్రాలను స్వయంగా నింపించి తిరిగి సేకరించాలని సూచించారు. ఎన్యూమరేషన్ పత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసిన విధంగానే, వాటిని తిరిగి ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే బాధ్యత కూడా బీఎల్ఓలదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జూలై 8 నాటికి దండేపల్లిలో 26.15 శాతం, లక్సెట్టిపేటలో 24.82 శాతం, హాజీపూర్‌లో 22.91 శాతం, మంచిర్యాలలో 3.54 శాతం, నస్పూర్‌లో 2.89 శాతం మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగి సేకరించబడినట్లు తెలిపారు. మొత్తం మంచిర్యాల నియోజకవర్గంలో ఈ ప్రక్రియ కేవలం 11.89 శాతం మాత్రమే పూర్తయిందని తెలిపారు .ఇదే పరిస్థితి కొనసాగితే గడువు ముగిసేలోపు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి కావడం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల అవసరమైన చోట అదనపు బీఎల్ఓలను నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంచిర్యాల నియోజకవర్గంలోని ప్రతి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సహకరించి, ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తి చేసి సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హ ఓటరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం, జిల్లా కలెక్టర్‌పై ఉందని నడిపెల్లి దివాకర్ రావు స్పష్టం చేశారు. ఈ సమావేశం లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి, మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గాదె సత్యం 4 వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

వాంకిడి పీహెచ్ సి లో రోగులకు పండ్ల పంపిణీ

"సమాజ సేవే లక్ష్యం" – బీజేపీ నేతలు



**ఆసిఫాబాద్ జూలై 11 ప్రజా జ్యోతి** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా సేవా పక్వాడలో భాగం గా గురువారం వాంకిడి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ వాంకిడి మండల అధ్యక్షులు చీదర్ల నరేశ్ నాయకత్వం వహించారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ గారు విద్యార్థి దశ నుంచే సామాజిక, జాతీయవాద ఉద్యమాల్లో పాల్గొని ప్రజాసేవను ప్రారంభించారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో బలంగా వినిపించారన్నారు. తెలంగాణ అభివృద్ధి, యువతకు ఉపాధి, రైతు సంక్షేమం, పేదల సంక్షేమం, జాతీయ భద్రత కోసం చురుకుగా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలతో నిరంతరం మమేకమై సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ దేశాభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న బండి సంజయ్ గారు మరింత ముందుకు సాగాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి రామగిరి విశాల్, ఉపాధ్యక్షులు దేనవేని గొల్ల, రాజేశ్వర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ పైశెట్టి వేణు, యువ నాయకుడు ప్రశాంత్, సీనియర్ నాయకులు ఏకబిల్వం నరేందర్, కాటి వెంకటయ్య, భీంరావ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: సర్పంచ్ శ్రీకాంత్



**నేరడిగొండ, జూలై 11 (ప్రజాజ్యోతి):** మండలంలోని వాదూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ ( ఎస్ ఎస్ ఆర్ ) ప్రక్రియను స్థానిక గ్రామ సర్పంచ్ ఆదేపు శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బూత్ స్థాయి అధికారులతో కలిసి ఓటరు నమోదు, మార్పులు–చేర్పుల ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు గ్రామస్థులంతా సహకరించాలని కోరారు. మార్పులు, చేర్పుల కోసం అవసరమైన పత్రాలను బీఎల్ఓలకు సమర్పించి, తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఎల్ఓ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ఎండీ సద్దాం, స్థానిక నాయకులు శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో మూడు సూపర్‌ఫాస్ట్ రైళ్లకు స్టాప్ కల్పించాలి

## కేంద్ర రైల్వే మంత్రికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వేరబెల్లి వినతి

**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో మూడు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వేరబెల్లి కేంద్ర రైల్వే, సమాచార అండ్ ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వేరబెల్లి మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఏపీ ఎక్స్‌ప్రెస్ (20805/20806), కేరళ ఎక్స్‌ప్రెస్ (12625/12626), ఎంజీఆర్ చెన్నై సెంట్రల్--భగత్ కి కోఠి ఎక్స్‌ప్రెస్ (20625/20626) రైళ్లకు స్టాప్‌లు మంజూరు చేయాలని కోరామన్నారు . మంచిర్యాల రైల్వే స్టేషన్ ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, ఇది దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అత్యధిక ఆదాయం సమకూర్చే ఏ-గ్రేడ్ స్టేషన్లలో ఒకటిగా పేర్కొన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ 2024 సెప్టెంబర్ 11న విడుదల చేసిన వర్గీకరణ ప్రకారం మంచిర్యాల స్టేషన్‌కు ఎన్ఎస్‌జీ-3 (ఎన్ ఎస్ జి -3) హోదా ఉందని తెలిపారు. ఈ స్టేషన్ వార్షికంగా రూ.20 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఆదాయం ఆర్జించడంతో పాటు 50 లక్షల నుంచి కోటి మంది వరకు ప్రయాణికులకు సేవలందిస్తోందని వివరించారు. మంచిర్యాలతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు దక్షిణ, ఉత్తర భారత రాష్ట్రాలకు ప్రయాణించేందుకు ఈ మూడు






సూపర్‌ఫాస్ట్ రైళ్లలో హాల్ట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ రైళ్లకు మంచిర్యాలలో స్టాప్ కల్పిస్తే జిల్లాలోని వేలాది మంది ప్రయాణికులకు మెరుగైన రైల్వే అనుసంధానం లభించి, ప్రయాణ సౌకర్యం గణనీయంగా పెరుగుతుందని దన్నారు. ప్రజల నుంచి చాలా కాలంగా వస్తున్న ఈ న్యాయమైన డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించి, మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో పై మూడు సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ మంజూరు చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర మంత్రిని రఘునాథ్ వేరబెల్లి విజ్ఞప్తి చేశారు.

# కాగితపు సంచుల వాడకం పర్యావరణ పరిరక్షణకు సంకేతం

సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ పిలుపు

నేడు (జూలై 12 ) ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం

**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించడంలో కాగితపు సంచుల వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ప్రతి సంవత్సరం జూలై 12న ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం జరుపుకోవడం ద్వారా ప్రజల్లో పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. కాగితపు సంచుల చరిత్ర 19వ శతాబ్దానికి చెందినదని ఆయన తెలిపారు. 1852లో అమెరికాకు చెందిన ఫ్రాన్సిస్ వోల్ కాగితపు సంచుల తయారీకి యంత్రాన్ని రూపొందించి వాటి ఉత్పత్తిని వేగవంతం చేశారని వివరించారు. అనంతరం 1868లో మార్గరెట్ ఈ. నైట్ సమతల అడుగుభాగం కలిగిన కాగితపు సంచులను రూపొందించడం ద్వారా వాటి వినియోగం మరింత విస్తరించిందని, ఆమెను “కాగితపు సంచుల తల్లి”గా గుర్తిస్తారని తెలిపారు .ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుందని, ప్లాస్టిక్ సంచులు సహజంగా కరిగిపోవడానికి వందల సంవత్సరాలు పట్టడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. జలచరాలు, పశుపక్షులు ప్లాస్టిక్ వల్ల ప్రాణాలు కోల్పోతుండగా, ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల విడుదలయ్యే విషవాయువులు మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాగితపు సంచులు బయోడిగ్రేడబుల్ కావడంతో మట్టిలో త్వరగా కలిసిపోతాయని, రీసైక్లింగ్‌కు అనువుగా ఉండటంతో సహజ వనరుల పరిరక్షణకు దోహదపడతాయని చెప్పారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తాయని వివరించారు. ప్రస్తుతం అనేక దుకాణాలు, సూపర్ మార్కెట్లు, వస్త్ర దుకాణాలు, ఆహార కేంద్రాలు ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాగితపు సంచులను వినియోగించడం సంతోషకర పరిణామమన్నారు. సింగిల్-యూజ్




ప్లాస్టిక్‌పై ప్రభుత్వాలు నిషేధం విధిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని, పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు కూడా కాగితపు సంచుల వినియోగాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.ప్రతి వ్యక్తి షాపింగ్‌కు వెళ్లేటప్పుడు కాగితపు సంచులు లేదా గుడ్డ సంచులు వెంట తీసుకెళ్లాలని, అవసరం లేని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు పర్యావరణహిత అలవాట్లు నేర్పించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించవచ్చన్నారు. “ప్లాస్టిక్‌కు బదులు కాగితం” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని, కాగితపు సంచుల వినియోగమే పర్యావరణ పరిరక్షణకు నిజమైన సంకేతమని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అభిప్రాయ పడ్డారు .

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..!

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు ధృవపత్రాల అందజేత





**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):**౦౦రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..! అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపు నిచ్చారు . మంచిర్యాల నియోజకవర్గంలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 52వ డివిజన్‌లో మంచిర్యాల క్లబ్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ సహకారంతో శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన దాతలకు ఎమ్మెల్యే రక్తదాన ధృవపత్రాలను అందజేసి అభినందించారు. రక్తదాతల సేవాభావాన్ని కొనియాడుతూ వారి సామాజిక బాధ్యతను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, రక్తదానం అనేది మహాదానం అని, ఒక వ్యక్తి ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురు వరకు ప్రాణాలను కాపాడగలదని అన్నారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు, తలసేమియా, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యంత అవసరమవుతుందని అ న్నారు. సమాజంలో రక్తం కొరత ఏర్పడకుండా ప్రతి ఆరోగ్యవంతుడు నిర్దిష్ట వ్యవధిలో స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొనడం అభినందనీయమని, రక్తదానం వల్ల ఎలాంటి బలహీనత రాదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు. ఇలాంటి రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా సమాజంలో మానవతా విలువలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. మంచిర్యాల క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఇతర స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన క్లబ్ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, స్థానిక కార్పొరేటర్ సాయినీ ప్రవంతి--కిషోర్, మంచిర్యాల క్లబ్ అధ్యక్షుడు వెంకట రమణారావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, కోశాధికారి నర్సింగరావు, ఉపాధ్యక్షులు జితేందర్ రావు, కొత్త రాజేశం, శశిపాల్ రెడ్డి, కార్యదర్శులు వద్దే రాజమౌళి, జుర్రు నగేష్, కల్వల జగన్ మోహన్ రావు, నల్ల శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి సత్యపాల్ రెడ్డి, నాయకులు, క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మంచిర్యాల నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవాలి

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

## మంచిర్యాలలో ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ నేతల సమీక్ష సమావేశం





**మంచిర్యాల, జూలై 11 (ప్రజాజ్యోతి):**రాష్ట్రంలోనే మంచిర్యాల నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులోని మినీ పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కార్పొరేటర్లు, ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోనే ఎస్ఐఆర్ ప్రక్రియ అమలులో మంచిర్యాల నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ నెల 24వ తేదీ వరకు ప్రతి కార్పొరేటర్, బూత్ స్థాయి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పని చేసి, అర్హులైన ప్రతి ఓటరికి ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక కార్యక్రమమని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడం, మరణించిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు నిబంధనల ప్రకారం సవరించబడడం ఎంతో అవసరమని తెలిపారు. ఎవరూ చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే తమ వివరాలను పరిశీలించి, అవసరమైన పత్రాలతో దరఖాస్తులు సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు మరియు పేద కుటుంబాలకు నాయకులు స్వయంగా సహాయం అందించి వారి దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడడం ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎలాంటి సందేహాలున్నా వాటిని నివృత్తి చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, పీసీసీ సభ్యుడు కొండ శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ గౌరవానికి భంగం కలిగించిన ఉపాధ్యాయుడు

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లి

**జన్నారం,జూలై11(ప్రజాజ్యోతి)**తన కూతురిపై నిరాధార ఆరోపణలు చేసి మానసిక ఇబ్బందులకు గురిచేసి కుటుంబ పరువుకు బంధం కలిగించిన ప్రధానోపాధ్యాయులు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని తల్లి కాంపెల్లి సువర్ణ శనివారం రోజున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూతురు కాంపెల్లి గంగోత్రి మా తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో. 4వ తరగతి చదువుకుంటుంది. ప్రస్తుతం నాలుగవ తరగతి పూర్తయిన తర్వాత ఐదవ తరగతిలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీటు వచ్చినందున జూన్ 20వ తేదీన పాఠశాలకు వెళ్లి తన కూతురి గంగోత్రి కి చెందిన టి.సి మరియు బోనఫైడ్ సర్టిఫికెట్ కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజు ను అడుగగా తెల్ల కాగితాలపై నాతో దొంగ వేలిముద్రలు మరియు సంతకాలు చేయించుకొని టిసి మరియు బోనఫైడ్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఆ తర్వాత నా ప్రమేయం లేకుండా నా కూతురు గంగోత్రి పట్ల అదే పాఠశాలలకు చెందిన అగిడి సురేందర్ అనే ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నేను సంతకాలు చేసిన తెల్ల కాగితంపై రాసుకొని పోలీస్ స్టేషన్లో ఆ ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశాడు. దీంతో తిమ్మాపూర్ గ్రామంలో నా పిల్లల భవిష్యత్తుపై తీవ్రంగా ప్రభావం ఏర్పడి, నేను మరియు నా కుటుంబ సభ్యులు మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని,



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజు నా అమాయకత్వాన్ని, ఆర్థిక బలహీనతను ఆసరా చేసుకొని నా కూతురు గంగోత్రి పై నిరాధారంగా ఆరోపణలు చేసి, ఫిర్యాదు చేయడంతో నేను సభ్యసమాజంలో తలెత్తుకొని జీవించలేక పోతున్నానని కావున నన్ను నా కుటుంబ సభ్యులను మానసిక ఇబ్బందులకు గురిచేసి నా కుటుంబ పరువుకు భంగం కలిగించిన ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజు పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిజాం క్లబ్ మేనేజింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన ఆమీర్ జావీద్ కు సన్మానం



**జన్నారం,జూలై 11(ప్రజాజ్యోతి)** ఇటీవల నిజాం క్లబ్ ఎన్నికల్లో మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ డైరెక్టర్, ముఫకం జా కాలేజ్ చైర్మన్, తెలంగాణ కాంగ్రెస్ వైస్ చైర్మన్ ఆమీర్ జావీద్ ను శనివారం హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో వ్యాస స్కూల్స్ చైర్మన్ వినోద్ నాయక్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం క్లబ్ మేనేజింగ్ కమిటీలోకి ఎన్నికవడం హైదరాబాద్ సామాజిక, విద్యా రంగాలకు గర్వకారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రియాజుద్దీన్ ఉన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ప్రత్యేక దృష్టి

### బి.ఎల్.ఓ లు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు సేకరించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

### సోన్, లక్ష్మణచందా మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన



**సోన్ జూలై 11, (ప్రజా జ్యోతి):**ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్.ఐ.ఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవే శ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సోన్, లక్ష్మణచందా మండలాల్లో పర్యటించి, జరుగుతున్న ఓటరు నమో దు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ఫారమ్‌లను సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లు ఫారమ్‌లు నింపే సమయంలో అధికారుల సహకారం అందించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. బి.ఎల్.ఓ.లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. రోజువారీగా నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం లక్ష్మణచందా మండలం పార్పల్లి గ్రామంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య, పంపిణీ చేసిన ఫారమ్‌లు, ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులు, పూర్తి చేసిన డిజిటలైజేషన్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా సూపర్ వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని, తప్పులు లేని జాబితా రూపకల్పనకు కృషి చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో తహసిల్దార్లు సంతోష్, సరిత, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో, పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి, భూముల రీ-సర్వే, భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో రెవెన్యూ మ్యాపులు లేని గ్రామాలకు శాశ్వత భూ రికార్డులు రూపొందించేందుకు ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపట్టిందన్నారు. ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, జీపీఎస్ ఆధారిత సర్వే పరికరాలు, డిజిటల్ మ్యాపింగ్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీ-సర్వే ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని, అవసరమైన చోట వెంటనే నిర్ణయాలు తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామస్థులకు రీ-సర్వేపై పూర్తి అవగాహన కల్పించి, వారి అభ్యంతరాలు, సందేహాలను పరిష్కరించే చర్యలు చేపట్టాలని తెలిపారు. సమగ్ర సర్వే పూర్తయిన తర్వాత భూ రికార్డులు మరింత ఖచ్చితత్వంతో సిద్ధమవడంతో భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, భూ భారతి కార్యక్రమంలో శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు .పైలట్ ప్రాజెక్టుగా నక్షలు లేని 413 ప్రాంతాల్లో చేపట్టిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని మంత్రి వెల్లడించారు. అర్హులైన సాదా బైనామా దరఖాస్తుదారులకు నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూముల రీ-సర్వే, భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో నిబంధనల ప్రకారం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములుతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కోసం తొలి ఉద్యమం ఏఐటీయూసీదే

**ఆర్ఎల్‌సీ చర్చలు విఫలమైతే ఆగస్టులో సమ్మె తప్పదు**

**ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**



**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ తొలి ఉద్యమానికి శ్రీకారం చుట్టింది ఏఐటీయూసీ నేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5 గనిలో శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ 2013లోనే సచివాలయాన్ని ముట్టడించి అరెస్టులకు గురైన ఘనత ఏఐటీయూసీదేనని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌తో పాటు మిగిలిన అన్ని బొగ్గు బ్లాకులను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ఉపాధి భద్రత, సంస్థ భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం అత్యంత కీలకమని అన్నారు. గత నెలలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. దీనిపై లేబర్ కమిషనర్ స్పందించి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీతో ఒక దఫా చర్చలు నిర్వహించారని చెప్పారు. లేబర్ కమిషనర్ సూచన మేరకు ఇటీవల కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యలను సింగరేణి సీఎండీ, డైరెక్టర్ (పర్సనల్) దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు .త్వరలో రీజినల్ లేబర్ కమిషనర్ (ఆర్ఎల్‌సీ) సమక్షంలో యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ మధ్య మరో విడత చర్చలు జరగనున్నాయని తెలిపారు. ఆ చర్చలు విఫలమై ఆర్ఎల్‌సీ ఫెయిల్యూర్ రిపోర్ట్ జారీ చేస్తే ఆగస్టు నెలలో సమ్మెకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. వేజ్ బోర్డు అమలులో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ల కారణంగానే వేజ్ బోర్డు అమలు ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. అలాగే కోల్ ఇండియా, సింగరేణిలో 51 శాతం ఓట్లు సాధించిన సంఘాన్నే గుర్తింపు సంఘంగా పరిగణించే విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు రావాల్సిన లాభాల్లో 40 శాతం వాటాను ప్రతి కార్మికుడికి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెర్క్స్‌పై విధిస్తున్న ఆదాయ పన్నును రద్దు చేయాలని, సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని, సింగరేణిలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, గుర్తింపు సంఘం సమర్పించిన 31 ప్రధాన డిమాండ్లను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే వసూలు చేసి, ఆ నిధులతో కొత్త బొగ్గు ప్రాజెక్టులను ప్రారంభించి సంస్థ మనుగడతో పాటు కార్మికుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఏరియా మైన్‌స్టాఫ్ ఇన్‌చార్జి అద్దు శీను, ఆర్కే-5 పిట్ సెక్రటరీ నరసింగరావు, నాయకులు మల్లేష్, ప్రవీణ్, జీపీ రావు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలి





**కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు**

**ఆసిఫాబాద్, జూలై 11 ప్రజా జ్యోతి** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్‌లో శనివారం నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షత వహించారు.మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అత్యంత కీలక ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణ వంటి అంశాల్లో బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాల బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి అర్హత కలిగిన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దండే విఠల్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, బీఎల్ఏ ఇన్‌చార్జి రాంగోపాల్ వర్మ, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఇరుకుల మంగ, కుడిమేత విశ్వనాథ్, డీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సివిల్స్ ఆశావహులకు సింగరేణి అభయహస్తం

**ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన తెలంగాణ అభ్యర్థులకు రూ. లక్ష ఆర్థిక ప్రోత్సాహకం**

**'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం'కు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం**

**గత రెండేళ్లలో 346 మందికి లబ్ధి:సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి**

**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):**తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో యువత సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించేందుకు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం' పథకానికి ఈ ఏడాది దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని సింగరేణి ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ( సీఎండీ) డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి శనివారం తెలిపారు .ఈ ఏడాది యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులై మెయిన్స్‌కు అర్హత సాధించిన తెలంగాణ ప్రాంత అభ్యర్థుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సింగరేణి సంస్థ తరపున రూ. 1 లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తామని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, వాటిని పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి ఈ ప్రోత్సాహకాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సింగరేణి అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తెలంగాణ యువత మరింత మెరుగైన సన్నద్ధతతో సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూల్లో విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవలందించాలని డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా 2024లో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు సీఎండీ తెలిపారు. రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో యువత సివిల్ సర్వీసెస్‌లో ఎంపిక కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2024లో ఈ పథకం కింద సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన 140




మందికి ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించామని, వారిలో 20 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కాగా వారికి అదనంగా మరో రూ. లక్ష చొప్పున అందజేసినట్లు తెలిపారు. ఆ ఏడాది చివరకు ఏడుగురు సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించారన్నారు.అదేవిధంగా గత ఏడాది 206 మంది అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించగా, వారిలో 50 మంది ఇంటర్వ్యూకు ఎంపికై, చివరకు 20 మంది సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించినట్లు తెలిపారు. ఈ విధంగా గత రెండేళ్లలో మొత్తం 346 మంది అభ్యర్థులకు సింగరేణి సంస్థ ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించి, తెలంగాణ యువత సివిల్ సర్వీసెస్‌లో రాణించేందుకు బలమైన తోడ్పాటు అందిస్తోందని సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి వివరించారు.

# భారతదేశ చరిత్రను తిరగరాసేది బహుజన్ సమాజ్ పార్టీ నే





**వరంగల్ జోన్-2 చీఫ్ జోనల్ ఇన్‌చార్జి దాగిల్ల దయానందరావు**

**మంచిర్యాలలో బీఎస్పీ ఈసీ సమావేశం**

**పార్టీలో చేరిన పెట్టం చంద్రశేఖర్‌కు నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు**

**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రం లోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఈసీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ జోన్-2 చీఫ్ జోనల్ ఇన్‌చార్జి దాగిల్ల దయానందరావు ముఖ్య అతిథిగా, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జిలు కాదాసి రవీందర్, వర్కిల్ల మల్లేష్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. సమావేశానికి ముందు పార్టీ నాయకులు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాగిల్ల దయానంద రావు మాట్లాడుతూ, భారతదేశ రాజకీయ చరిత్రను తిరగరాసే శక్తి బీఎస్పీ అధినేత్రి బహన్ మాయావతికే ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం సాధించడమే బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. 2027లో ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అధికారంలోకి వస్తుందని, అదే స్ఫూర్తితో తెలంగాణలో 2028లో పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ మంచిర్యాల జిల్లాలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగురవేయాలని, జిల్లాలో పార్టీ బలాన్ని మరింత విస్తరించాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెట్టం చంద్రశేఖర్ బీఎస్పీలో చేరారు. ఆయనకు దాగిల్ల దయానందరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించి, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోయినపల్లి సంతోష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ల మురళి, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిలు గోమాస బ్రహ్మానందం, గోలేటి నారాయణ, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు బండారి రాజ్‌కుమార్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు గాజుల శంకర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎం.డి. మాతిన్ ఖాన్, నస్పూర్ మండల అధ్యక్షుడు వేముల కిరణ్, నాయకులు జాగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):**కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ఆబ్కారీ, మద్యని షేధ, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంత్రికి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, వివిధ శాఖల సమన్వయంపై సంక్షిప్తంగా చర్చించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, ఆబ్కారీ మద్య నిషేధ శాఖ పర్యవేక్షకులు చాణక్య, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గాదె సత్యం**



**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరే షన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదేశాల మేరకు, మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గాదె సత్యం ఆధ్వర్యంలో కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలను వివరించారు. తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా గాదె సత్యం మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు స్పందించి సమస్యల పరిష్కారా నికి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్తార్, మాజీ కౌన్సిలర్లు తోట తిరుపతి, పోరెడ్డి రాజు, నాయకులు ఓడ్నాల రవీందర్, పడాల రవీందర్, బల్లికొండ రమేష్, జాడి భానుచందర్, జక్కం జగన్, బొడ్డు పద్మ, పుప్పాల స్వర్ణాకర్, కుందరపు రమేష్, నక్క తిరుపతి, జావిద్, రామగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి : డీఏవో రమేష్



**జన్నారం,జూలై 11(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కలమడుగు పోలింగ్ స్టేషన్ ను ఉట్నూర్ సబ్ కలెక్టర్ కార్యాలయ డిఏఓ ఎస్.రమేష్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను పరిశీలించి బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ సర్ ప్రక్రియ గడువు సమీపిస్తుండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఓటర్లందరికి సకాలంలో రెమ్యూనరేషన్ ఫారాలను అందించి వాటిని పూరించడంలో బిఎల్వోలు సహకరించాలని ఆదేశించారు ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు.ఆయన వెంట జన్నారం తహసీల్దార్ బక్కయ్య ఉన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రామచంద్రరావుకు ఘన సత్కారం

**రాష్ట్ర అభివృద్ధే బీజేపీ లక్ష్యం -- తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలి**

**ఎం. రామచంద్రరావు**



**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రామచంద్రరావు తన అధ్యక్ష బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు తుల మధుసూదన్ రావు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రామచంద్రరావు స్వగృహంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం. రామచంద్రరావు మాట్లాడుతూ, తెలంగాణ సమగ్ర అభివృద్ధే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కృషితో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను తెలంగాణ మానసపుత్రిక అయిన సింగరేణి సంస్థకు కేటాయించేలా చేసిన ఘనత బీజేపీకే దక్కిందని తెలిపారు. ఈ విషయంలో పార్టీ ఎంతో కీలక పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన ఏ అంశంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన ఆయన, పార్టీ నాయకులు జిల్లాల వారీగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రజలతో మమేకం కావాలని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించుకోవాలని సూచించిన రామచంద్రరావు, రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు తుల మధుసూదన్ రావుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యం: మంత్రి జూపల్లి



**ఆసిఫాబాద్, జూలై 11 ప్రజా జ్యోతి** గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం, పేదల గృహ నిర్మాణం వంటి అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తోందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.వాంకిడి మండలం కోమటిగూడ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి, ఈ భవనం ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు మరింత మెరుగైన పరిపాలనా సేవలు అందుతాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలు గ్రామాభివృద్ధికి కేంద్రబిందువులుగా నిలిచి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. కెరమెరి మండలం ధనోరా గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని ప్రారంభించి, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగి ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ప్రతి పౌరుడు ఓటు కలిగి ఉండాలి”

**ఎన్యూమరేషన్‌లో ఓట్లు పోయే ప్రమాదం: మంత్రి జూపల్లి**

**బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి: శ్యామనాయక్**



**ఆసిఫాబాద్ జులై 11 ప్రజా జ్యోతి** ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఒక్క ఓటు కూడా పోకుండా బీఎల్‌ఏలు చూడాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.శనివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్‌లో జరిగిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో భాగంగా ఓట్లు పోయే ప్రమాదం ఉందని, నింపిన ఫారాలను బీఎల్‌ఓలకు తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు. లేని పక్షంలో ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ తదితరులు హాజరయ్యారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీర శ్యామనాయక్ మాట్లాడుతూ ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజ్యాంగాన్ని కూడా సంక్షోభంలో పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# 13వ రోజుకు చేరిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్ష

**శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు కొనసాగిన ఆందోళన.**

**పలు సంఘాల సంఘీభావం**



**మంచిర్యాల, 11, జులై (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట అధికారులు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. పే అప్‌గ్రేడేషన్‌ను వెంటనే అమలు చేయడం, పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిలను చెల్లించడం, అధికారుల న్యాయమైన హక్కులను పరిరక్షించడం తదితర డిమాండ్ల సాధన కోసం ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి జీఎం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. 13వ రోజు దీక్షలో పి. రామ్ మోహన్ (సీనియర్ సర్వే ఆఫీసర్, ఎస్ఆర్‌పీ ఓసీపీ), కె. మోహన్ (ఎస్ఎస్ఈ--ఈ అండ్ ఎం, సీహెచ్‌పీ/ఎస్ఆర్‌పీ), ఎల్. మహేష్ (యూఎంజీఆర్, ఐకే--1ఏ), ఆర్. రాజేష్ (డిప్యూటీ మేనేజర్, ఐకే--1ఏ), ఎం. మనోజ్ (సీనియర్ యూఎంజీ, ఆర్కే--7 ఇన్‌క్లైన్) పాల్గొన్నారు. ఈ దీక్షకు పలు కార్మిక సంఘాల నాయకులు, వివిధ ప్రజా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం ప్రకటించారు. అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యమానికి మద్దతుగా అన్ని శాఖల అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఐక్యతను చాటాలని సీఎంఓఏఐ పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని, అయినప్పటికీ తమ న్యాయమైన హక్కులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పే అప్‌గ్రేడేషన్‌ను తక్షణమే అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీ బకాయిలను విడుదల చేసి అధికారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. “మన ఐక్యతే మన బలం.. మన హక్కుల సాధనే మన లక్ష్యం” అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని, తమ డిమాండ్లు నెరవేరే వరకు సింగరేణి వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలను నిరంతరం కొనసాగిస్తామని సీఎంఓఏఐ శ్రీరాంపూర్ ఏరియా నాయకులు స్పష్టం చేశారు.

# జూలై క్యాలెండర్ వచ్చిన కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ రాలేదు

--నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

--హామీలపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి

--బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా నాయకులు మజర్ డిమాండ్




**నేరడిగొండ జూలై 11( ప్రజాజ్యోతి):**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు భారీ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వారిని నిలువునా ముంచిందని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా నాయకులు మజర్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..జూలై క్యాలెండర్ వచ్చినా, నిరుద్యోగులు ఎదురుచూస్తున్న కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, శాఖల వారీగా ఖాళీలను గుర్తించి నిర్ణీత కాలవ్యవధిలో ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తామని కాంగ్రెస్ గొప్పలు చెప్పిందని ఆయన గుర్తు చేశారు. యువత ఓట్లను ఆకర్షించడానికి కాంగ్రెస్ అగ్ర నేతలు సైతం వచ్చి, మొదటి క్యాబినేట్ లోనే 2,00,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ప్రచారం చేశారని, తీరా అధికారం లోకి వచ్చాక యువతను పక్కదోవ పట్టించి నమ్మకద్రోహానికి ఒడిగట్టారని ధ్వజమెత్తారు. కేబినెట్ సమావేశాల్లో నిరుద్యోగులు గుర్తుకు రాలేదా? “నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే కేసీఆర్ ఉద్యోగం పోవాలని నమ్మబలికి, కేవలం ఓట్ల కోసం యువతను వాడుకున్నారు. డిసెంబర్ 2023లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికారిక ౧ఠూజ వెబ్సైట్ ప్రకారం కేవలం 1,019 ఉద్యోగాలకు మాత్రమే కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చారు. మొదటి క్యాబినేట్ లోనే 2 లక్షల ఉద్యోగాలన్న నేతలకు, గత రెండున్నర ఏండ్లలో జరిగిన 20 నుండి 25 కేబినెట్ సమావేశాల్లో నిరుద్యోగ యువత ఎందుకు గుర్తుకు రాలేదు?” అని మజర్ ప్రశ్నించారు.

**ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి..**

ఎన్నికల సమయంలో ప్రజలకు చూపిన స్పష్టమైన జాబ్ క్యాలెండర్ తరహాలో ప్రతి శాఖకు సంబంధించిన నోటిఫికేషన్ల పూర్తి వార్షిక షెడ్యూల్‌ను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని మజర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 16,978 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశామని అసెంబ్లీ నివేదికలో చూపించి, బయట మాత్రం ముఖ్యమంత్రి, మంత్రులు తాము 60,000 – 70,000 ఉద్యోగాలు ఇచ్చామని డబ్బాలు కొట్టుకోవడం సిగ్గుచేటన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చి, తామే ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని క్రింది వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 70,000 నోటిఫికేషన్ల జీవో కాపీలను బయట పెట్టాలి.రాష్ట్రంలోని ప్రతి శాఖలో వాస్తవంగా ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన కొత్త నోటిఫికేషన్లు ఎన్ని? భర్తీ అయిన పోస్టులు ఎన్ని?ఎన్నికల హామీలు కేవలం ఓట్లు పొందడానికి మాత్రమే కాదని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిరుద్యోగ యువతతో చేసిన హామీలను వెంటనే అమలు చేసి, స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, మిగిలిన ఖాళీల భర్తీకి వెంటనే కొత్త నోటిఫికేషన్లు జారీ చేయాలని మజర్ డిమాండ్ చేశారు.

# జనరల్ అసిస్టెంట్లకు శుభవార్త.. సీఐటీయూ పోరాటానికి ఫలితం

**అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫేస్‌కు బదిలీ పొందిన ఉద్యోగుల బేసిక్ వేతన నష్టం సవరణకు హైకోర్టు అనుకూల ఉత్తర్వులు**

**సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మంద నర్సింహారావు**



**మంచిర్యాల, 11, జులై (ప్రజాజ్యోతి):** అండర్‌గ్రౌండ్ గనుల నుంచి సర్ఫేస్ విభాగానికి బదిలీ పొందిన జనరల్ అసిస్టెంట్ల బేసిక్ వేతనంలో జరిగిన నష్టాన్ని సరిచేయడంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) కీలక విజయాన్ని సాధించిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంద నర్సింహారావు తెలిపారు. గత ఐదేళ్లుగా ఈ సమస్యపై సీఐటీయూ నిరంతరంగా న్యాయపోరాటం నిర్వహించి, కార్మికుల నుంచి ఒక్క పైసా కూడా వసూలు చేయకుండా హైకోర్టులో అనుకూల ఉత్తర్వులు సాధించిందని అన్నారు. హైకోర్టు తీర్పుతో జనరల్ అసిస్టెంట్ల బేసిక్ వేతనంలో జరిగిన నష్టం సరిచేయబడటంతో పాటు, వారికి రావాల్సిన బకాయిలు (అరియర్స్) కూడా పొందే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ తీర్పు అనేక మంది ఉద్యోగులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చనుందని తెలిపారు. 2020కు ముందు ఇదే సమస్యతో బాధపడిన జనరల్ అసిస్టెంట్లు తమకు సంబంధించిన సేవా రికార్డులు, కార్యాలయ పత్రాలతో సమీప సీఐటీయూ బ్రాంచ్ నాయకులను సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. వారి కేసులు కూడా విజయవంతం అయ్యేలా సీఐటీయూ అన్ని విధాలా న్యాయ సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ ఎల్లప్పుడూ నిజాయితీతో పోరాడుతుందని, “ఒక్క పైసా తీసుకోము నిజాయితీ మా బలం” అనే నినాదంతో కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని మంద నర్సింహారావు తెలిపారు.

# యోగ పైన అవగాహన కార్యక్రమము

**-యోగతో మానసిక ప్రశాంతత -యోగ శిక్షకురాలు మునిగెల యోగిత.**



**బోథ్, జూలై 11 (ప్రజా జ్యోతి)** ఆరోగ్య పాఠశాల మూడవ విడత కార్యక్రమములో భాగంగా బోథ్ మండలములోని కనుగుట్ట గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో యోగ ప్రాముఖ్యత, యోగ చేయడం వల్ల కలిగే లాభాలను యోగ శిక్షకురాలు మునిగెల యోగిత విద్యార్థులకి తెలియజేశారు.యోగ అనేది ప్రస్తుతం చాలా అవసరం అని ముఖ్యంగా విద్యార్థులు టెలివిజన్ చరవాణి తో ఎక్కువ సమయం గడుపుతున్నారు అని ఇలాంటి వారు యోగ చేయడం వాటికి దూరంగా ఉండి ఆత్మవిశ్వాస్ని పెంచుతుంది అని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని ప్రతి రోజు యోగ చేయాలి అని అలాగే ఆరోగ్య పాఠశాల మూడవ విడతలో భాగంగా కొత్తగా కాగ్నటిక్ ముద్రలను చేర్చారు అని ముద్రల ద్వారా ఏకాగ్రత ,జ్ఞాపక శక్తి పెరుగుతుంది అని అలాగే ప్రతి రోజు ఉదయం పాఠశాలలోనీ అసెంబ్లీలో యోగ చేయాలి అని తెలిపారు...ముద్రలు ఉదయం నూతన ఉత్తేజాన్ని అందిస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగయ్య ఉపాధ్యాయులు మహేందర్, రాజేశ్వర్, రమణ, సుభాష్ ప్రహ్లాద్,అనిల్,అంకిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ముందుండే నాయకత్వం

**అభివృద్ధే మా లక్ష్యం... సేవే మా ధ్యేయం**

**జనక్కపూర్ పోచమ్మ ఆలయ పనుల్లో కౌన్సిలర్లు**



**ఆసిఫాబాద్ జులై 11 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలోనే పని చేయాలనేఱ సంకల్పంతో ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ కౌన్సిలర్లు ముందుండి నిలిచారు.ఆకాడి పండుగ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌన్సిలర్ కొండు భారతి, కౌన్సిలర్ జాడి వినోద్ స్వయంగా పారిశుద్ధ పనులను పర్యవేక్షించారు.గత కొన్నేళ్లుగా ఆలయానికి సరైన దారి లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన వారు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి స్థానికుల సహకారంతో ఆలయానికి మెరుగైన దారిని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ “ప్రజలకు అవసరమైనప్పుడు కార్యాలయంలో కూర్చొని ఆదేశాలు ఇవ్వడం కాదు. సమస్య ఉన్న చోటుకే వెళ్లి పరిష్కరించడమే నిజమైన ప్రజాసేవ” అని అన్నారు. వారి సేవాభావాన్ని చూసి స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# బోరిగాం సమీపంలో పెద్దపులి కలకలం భయాందోళనలో గ్రామస్తులు

### --అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్



**నేరడిగొండ, జులై 11 (ప్రజాజ్యోతి):**మండలంలోని బోరిగాం గ్రామపంచాయతీ పరిధిలో పెద్దపులి సంచారం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శనివారం దూదిగంటి సమీపంలో పెద్దపులి కనిపించినట్లు స్థానికులు భయాందోళనతో తెలిపారు. అనంతరం ఆ పులి అక్కడి నుండి గుత్తుల గ్రామం వైపు వెళ్లినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. పెద్దపులి సంచరిస్తున్న వార్త దావానలంలా వ్యాపించడం తో బోరిగాం, గుత్తుల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లోని ప్రజలు ఒంటరిగా అడవి వైపు వెళ్లవద్దని, ముఖ్యంగా పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని, పశువులను ఒంటరిగా మేతకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పెద్దలు సూచిస్తున్నారు. అధికారులకు గ్రామస్థుల విజ్ఞప్తి. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పెద్దపులి సంచారాన్ని, దాని పాదముద్రలను గుర్తించి, అది ఏ వైపు వెళ్తుందో పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తు న్నారు. గ్రామాల వైపు పులి రాకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజల భయాందోళనలను పోగొట్టాలని బోరిగాం, గుత్తుల గ్రామస్థులు అటవీ అధికారులను వేడుకుంటున్నారు.

# ఇచ్చోడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా భీం రావు పాటిల్



**ఇచ్చోడ, జూలై 11, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండల కేంద్రంలోని పోషకుల సమావేశంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా సోనాల గ్రామానికి చెందిన భీంరావు పాటిల్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భీంరావు పాటిల్ మాట్లాడుతూ గురుకులాల్లో ప్రిన్సిపాల్‌ల ప్రత్యేక చొరవతో వందకు వందశాతం100% ఫలితా లు రావడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురు కులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలల్లో మౌలిక వసతులు ఏ ర్పాటు చేయాలని, గురుకు లాల్లో ఉన్న సమస్యలను ప్రిన్సిపాల్ , ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య ల పరిష్కారాని కి కృషి చేస్తానన్నారు. ఈ కా ర్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూని యర్ వైస్ ప్రిన్సిపాల్ రఫిక్, లెక్చరర్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

### జిల్లా కలెక్టర్లతో వీడియో కా న్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి)**భూ సమస్యలకు శాశ్వత పరి ష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టాన్ని సమర్థ వంతంగా అమలు చేయాలం టే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ- స ర్వేను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌ ర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధి కారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం సమీకృత కలె క్టరేట్ నుంచి భూరీ-సర్వే,భూ భారతి అమలు, సాదా బైనా మా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూ నిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లో కేష్ కుమార్ పాల్గొన్నారు. క లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రా జర్షి షా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మంత్రి మాట్లా డు తూ ధరణి స్థానంలో భూభా రతి చట్టాన్ని తీసుకువచ్చి రైతుల భూములకు పూర్తి భద్ర త కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖా స్తుల పరిష్కారానికి కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వే తప్పనిసరి అని నిపుణుల సూచనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుం దని తెలిపారు. ఇందుకోసం శి క్షణ పొందిన 5,700 మంది లై సెన్స్ సర్వేయర్ల సేవలను విని యోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచే యాలని సూచించారు పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో చేపట్టిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరి ష్కారమైనట్లు మంత్రి తెలిపా రు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చే సి రీ-సర్వే చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించి, అర్హులైన వారికి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఉట్నూర్ ఆర్డీవో మోహన్ సింగ్, ఏవో వర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## డిగ్రీలో మిగిలిన సీట్ల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్ బ్యూరో ,జూలై 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్‌లోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్ల కొరకు ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఇంటర్ ఉత్తీర్ణత అయిన వారు నేరుగా కళాశాలలో సంప్రదిం చాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శివకృష్ణ తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు బిఏ,బీకాం (సిఏ) బి జెడ్ సి, బీఎస్సీ(ఎంపీసీఎస్) మరియు డేటా సైన్స్.ఇంటర్ ఉత్తర్వులైన గిరిజన విద్యార్థులు నిజ ధృవీకరణ పత్రాలతో కళాశాలలో సంప్రదించి ప్రవేశం పొందవచ్చు అని తెలిపారు. ఈ సంవత్సరం 19 మంది విద్యార్థులు దేశంలోని ప్రముఖ సెంట్రల్ యూనివర్సిటీ లో ఉత్తమ ర్యాంకులతో సీట్లు సా ధించారు , ఒకరు ఐ ఐ టిలో సీటు సాధించారని తెలిపారు. వివరాలకు 7702752576, 9849390495, నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

### లబ్ధిదారులకు గృహప్రవేశం చేయించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా
### ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి
### అధికారులకు ఆదేశం





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి)** పేద ప్రజల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంది రమ్మ ఇళ్ల పథకం విజయ వంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.శనివారం గుడిహత్నూర్ మం డలం కొల్హారి గ్రామంలో పర్య టించిన కలెక్టర్, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించి, ఇళ్ల నిర్మాణ నాణ్యతతో పాటు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సురక్షిత మైన నివాసం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. ప్రభు త్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగంచే సుకుని ఇళ్లను సక్రమంగా సంరక్షించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం కొల్హారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతు న్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటర్ల నమోదు రికార్డులను పరిశీలించి, ప్రక్రియ పురో గతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జా బితా తయారీలో పూర్తి పార దర్శకత పాటించాలని, 18 సంవత్స రాలు పూర్తి చేసుకు న్న ప్రతి యువతీ, యువకుడి పేరు ఓటరు జాబితాలో న మోదు అయ్యేలా ప్రత్యేక చ ర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. నకిలీ ఓట్లు, ఒకే వ్యక్తి పేరు రెండు చోట్ల నమోదు కావడం, మరణించిన వారి పేర్లు జాబితాలో కొన సాగడం వంటి లోపాలు లేకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యు మరేషన్ ఫాం నింపక పోతే ఓటు రద్దయ్యే ప్రమాదం

**మన ఓట్లు కాపాడు కోవడం మనదే బాధ్యత**

**బీఎల్వోలు, సూపర్వైజర్లు, మండల అధ్యక్షులు పార్టీ శ్రే ణులు జాగ్రత్తగా వ్యవహరిం చాలి ఒక్క ఓటు కూడా పోవద్దు**

**సమీక్షా సమావేశంలో కంది శ్రీనివాస రెడ్డి సూచనలు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి)** బిఎల్ఎ-2లు బిఎల్ఓలతో పరస్పర సహకారంతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎన్యూమరే షన్ ఫారాలు నింపి డిజిటలై జేషన్ పూర్తయ్యేలా కృషి చే యాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ కంది శ్రీనివాస రెడ్డి సూచించారు. శనివారం ఆదిలాబాద్ పట్ట ణంలోని తన క్యాంపు కార్యా లయంలో ఆయన బి ఎల్ ఏ- 2 లు, సూపర్వైజర్లు మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కౌన్సిలర్ కంటెస్టెంట్ అభ్యర్థులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ స్టేటస్ రిపోర్ట్ పై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సల హాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సమావేశం నిర్వ హించినట్టు తెలిపారు. ఆయా వార్డులు గ్రామాల బిఎల్ఎలు ఫారాలు నింపడం పూర్తయి నా ఆన్లైన్ ప్రక్రియ నిదానంగా సాగుతుందని కంది శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని కంది శ్రీని వాస రెడ్డి తెలిపారు. గడువు లోగా ఎస్ ఐఆర్ ప్రక్రియలో ఫారాలు నింపకపోతే ఓటు పోయే ప్రమాదం ఉందని కంది శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎలు మండల అధ్యక్షులు మన అనుకూల ఓటు ఒక్కటి కూడా పోకుండా జాగ్రత్త వహించాల నిసూచించారు. బతికున్న ప్ర తి ఓటరు యొక్క ఎన్యూమ రేషన్ ఫామ్ నింపేలా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. మన ఓటు పోతే బతికున్న చ ని పోయినట్టేనని అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుం చి ఓటు వేస్తున్నా ఈసారి ప్రక్రియలో తిరిగి ఓటు నమోదు చేసుకోకపోతే ఆ ఓటు పోయే ప్రమాదం ఉందన్నారు. ఓటు కాపాడడం కేవలం బిఎల్ఎల పాత్ర మాత్రమే కాకుండా అందరిపై ఉందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 35% ఎన్యుమరేషన్ ఫారాలు నింపడం పూర్తయితే కేవలం 21.75% మాత్రమే డిజిటలై జేషన్ పూర్తయిందని తెలిపా రు. మండలాల వారీగా జైనథ్‌లో అత్యధికంగా 42.67% సాత్నాల 36.35% బేల 34. 15% బోరజ్, 28.29% ఆది లాబాద్ రూరల్ మండలం 27.8% ఉంటే ఆదిలాబాద్ అర్బన్ మావల మండలాలలో అతి తక్కువ శాతం పూర్త యిందన్నారు. ఆదిలాబాద్ అర్బన్‌లో 14.27 మావలలో 10.4% మాత్రమే వారాలు నింపి డిజిట లైజేషన్ ప్రక్రియ పూర్తయిందన్నారు .కాబట్టి మిగిలి ఉన్న ఈ 13 రోజులైనా బి ఎల్ఈ లతో పాటు సూ పర్వైజర్లు మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దీనిపై దృష్టి సా రించి వంద శాతం పూర్తయ్యే లా కృషి చేయాలన్నారు. మ న ఓట్లతోపాటు మన ఓటర్ల రక్షణ బాధ్యతగా భావించి ఓట్లు కాపాడుకోవాలని సూ చించారు. భవిష్యత్తులో ఏ పదవి కైన పోటీ చేసి గెలవాలంటే మన ఓటు తో పాటు మన మద్దతుదారుల ఓట్లు చాలా కీలకమన్నారు .ఇది ఒక ఫైనల్ మ్యాచ్ లాంటిదని ఇందులో కచ్చితంగా గెలవాలని సూచించా రు. ఒక్క ఓటు పోయిన భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాంగ్రె స్ పార్టీ మద్దతు దారుల ఓట్లు తొలగించేలా కేంద్రం ఎలక్షన్ కమిషన్ తో కలిసి చేసిన ఈ కుట్రను ఓటు నమోదు చేసి ఎదుర్కో వాలన్నారు. ఈ 13 రో జులు జాబితా సవరణ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు పై అవ గాహన ఉన్నవారు ఆన్ లైన్‌లో తమ ఎ న్యుమేషన్ ఫామ్స్ నింపి సమర్పించాలని సూచించారు. కా ర్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జ గిరి సంజయ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, మహేబూబ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఖిజార్ పాషా, మండల అధ్యక్షులు, రూప్ రావు, వెంకన్న యాదవ్,బాపు రావు,లీగల్ సెల్ చైర్మన్ మంగే ష్, జిల్లా మైనార్టీ చైర్మన్ షాహి ద్ అలీ నాయకులు లోక ప్రవీ ణ్ రెడ్డి ,శాంతన్ రావు, రషీద్, పర్వేజ్, బూర్ల శంకరయ్య, మ ల్లయ్య యాదవ్, రాందాస్ నా క్లే, సుధాకర్ గౌడ్, ఖలీం, అల్చేట్టి నాగన్న, సింగిరెడ్డి రామ్ రెడ్డి, నిమ్మల గౌతమ్ రెడ్డి, సంటెన్న, చిట్యాల భూమన్న, రాంకుమార్, పోతారెడ్డి, గొర్ల రాము, భూమన్న, శామ్ రావు, నానాజీ వైద్య, సాగర్ టాక్రె, గట్లే వార్ రవి, తమ్మల చందు, అశోక్,కావేటి జ్యోతి, జమున బాయి తదితరులు పా ల్గొన్నారు.

---

## రోడ్డు భద్రతపై అవగాహన తోనే ప్రమాదాలనివారణసాధ్యం

**ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, ట్రాఫిక్ పార్క్‌ను సందర్శించిన విద్యార్థులు ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబా ద్ జిల్లా ట్రాఫిక్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం సుమారు 40 మంది ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టి ట్యూట్, ట్రాఫిక్ పార్క్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ క్రమశిక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ విద్యార్థుల కు ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ గుర్తులు, రోడ్డు దాటే విధానం, జీ బ్రా క్రాసింగ్ వినియోగం, పాదచారుల భద్రత, హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, మైనర్ డ్రై వింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా జరిగే ప్రమాదాలపై సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ట్రాఫిక్ పా ర్కులో ఏర్పాటు చేసిన న మూనా రహదారులు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులను ప్రత్యక్షంగా చూపిస్తూ వాటి వినియోగాన్ని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను చిన్నప్పటి నుంచే అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్య త్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు తాము ట్రాఫిక్ నియమాలు పాటించడమే కాకుండా తమ తల్లిదం డ్రులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించే లా, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ వినియోగిం చేలా ప్రోత్సహించాలని సూచించారు. చిన్నారులు ఇంటి నుంచే రోడ్డు భద్రతకురాయ బారులుగా మారితే ప్రమాదాలనివారణలో మంచి ఫలితాలు సాధించ వచ్చున్నారు.కా ర్యక్రమంలో పాల్గొన్న విద్యా ర్థులు ట్రాఫిక్ నియమాలపై ఆసక్తిగా తెలుసుకుని, పోలీసు అధికారులతో సందేహా లను నివృత్తి చేసుకున్నారు. జిల్లా ట్రాఫిక్ పోలీసు శాఖ ఇలాంటి అవగాహన కార్యక్ర మాలను నిరంతరం నిర్వహి స్తూ రోడ్డు ప్రమాదాల నివార ణకు కృషి చేస్తుందని ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ తెలిపారు.

---

## ఎస్ ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి)** గడువులోగా ఎన్యుమరేషన్ ఫారాలు నింపి బీఎల్వోలకు అందించి డిజిట లైజేషన్ పూర్తి చేసేలా బీఎల్ఏ-2లు, సూపర్ వైజర్లు, పార్టీ మం డలాధ్యక్షులు కృషి చేయాలని ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కందిశ్రీ నివాస రెడ్డి సూచించారు. శనివారం పార్టీ శ్రేణులతో కలి సి పట్టణంలోని పలువార్డుల లో జరగుతున్న ఎస్ ఐఆర్ ప్ర క్రి యను ఆయన పరిశీలించా రు. పట్టణంలోని 42వ వార్డు రిక్షాకాలనీ 32 వార్డు మసూ ద్ చౌక్, ఖానాపూర్ 23వ వా ర్డు తాటి గూడ, 21వ వార్డు క్రాంతినగర్ కానీలలో ఆయన పర్యటించారు.ఎన్యుమరేషన్ ఫారాలు నింప డంలో ఉన్నసం దేహాలను నివృత్తి చేశారు. బీ ఎల్వోలతో అనుసం ధానంగా పనిచేస్తూ నింపిన వెంటనే డి జిటలైజేషన్ చేయించా లని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీచైర్మన్ గిమ్మ సంతోష్ రావు, మాజీ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, లీగల్ సెల్ చైర్మన్ మంగేష్, నాయకులు సుధాకర్ గౌడ్, బూర్ల శంకరయ్య, వెంకన్న యాదవ్, అనిల్, సాహెబ్ రావు ఆయా వార్డు నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్( సర్ )ప్రోగ్రాం ఖానాపూర్ లో కలియతిరిగిన సార్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు



**ఖానాపూర్ జూలై 11 (ప్రజా జ్యోతి )** జాతీయ ఓటర్ సవరణ కార్య క్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ సర్ ప్రోగ్రాంలో ఖానా పూర్ మున్సిపాలిటీ పట్టణంలో నిర్వహిస్తున్న సేవ కేంద్రాలను డిప్యూటీ కలెక్టర్ సార్ వెంకటేశ్వర్లు కలియ తిరిగారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కేంద్రాలతో పాటు పలువురు ఓటర్లను కలుసుకున్నారు ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక తాసిల్దార్ సుజాత రెడ్డి కమిషనర్ సుందర్ సింగ్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోయా హుస్సేన్ల ఆరో వార్డు ఉర్దూ భవనంలో నిర్వహించిన సేవ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందారు బి ఎల్ ఓ వరలక్ష్మితో పూర్తి వివరాలను సేకరించి పలు సూచనలు చేశారు జిల్లాలోనే అధిక శాతంలో ఓటర్ల సంఖ్య పాముల నింపిన దాంట్లో ముందంజలో ఆరో వార్డు ఉందని అన్నారు తప్పులు లేకుండా నిజమైన ఓటర్లు జాబితా నుండి విడిపోకుండా వలస వెళ్లిన రెండు చోట్ల ఉన్న చనిపోయిన ఓటర్లను గుర్తించి సక్రమంగా బిఎల్వోలతోపాటు ఆయా రాజకీయ పార్టీలు బూతుల వారిగా పెట్టిన కార్యకర్తలు సైతం బిఎల్ఓలకు జాబితా సవరణ చేసుకునే ఓటర్లకు సహకరిస్తేనే పూర్తిస్థాయిలో సర్ ప్రోగ్రాం సక్సెస్ అవుతుందని డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు సార్ సూచించారు రాజీవ్ నగర్ 11 వార్డులోని కౌన్సిలర్ డిసిసి ఉపాధ్యక్షులు రాజుర సత్యం ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని సైతం పరిశీలించి వార్డ్ ఆఫీసర్ దాదే రామకృష్ణను ఎస్ఐఆర్ స్థితిగతులను ఇప్పటివరకు నమోదైన జాబితాను అడిగి తెలుసుకున్నారు పట్టణంలోని పలుచోట్ల ఏర్పాటుచేసిన వార్డులన్నీ తిరిగి కార్యక్రమం నిర్వహిస్తున్న తీర్పట్ల డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు సంతృప్తి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు

## సోనాల మండలం లో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

-బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్



**సోనాల, జూలై 11( ప్రజా జ్యోతి ):**సోనాల మండలంలోని కోట కె గ్రామం లో జిల్లా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇదివరకు సోనాల గ్రామ పంచాయతీ లో గత కొన్ని రోజులుగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వివరణ మరియు సహాయం కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇపుడు మండ లంలోని గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.కోట గ్రామశీలో అధికారులతో కలిసి ఓటరుల సందేహాలు నివృత్తి చేస్తూ వారి వివరాలను వెతికి తీయడంలో సహాయపడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను స్థానిక బి ఎల్ ఓ సంగీత మరియు కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ పరుశరామ్ తో కలిసి 101 బూత్ లో నింపడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు తహసీల్దార్ మల్లేష్ డిటి ప్రేంని వాస్,సర్పంచ్ పూజ సంగ్రామ్,ఉపసర్పంచ్ గంగాసాగర్ మాధవ్, సెక్రెటరీ విజయ్,మరియు ఉత్తమ్,బాలాజీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు 'రామ్ జీ' అమలు చేయాలి

కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆర్ అశోక్



**ఖానాపూర్ జూలై 11 (ప్రజా జ్యోతి )** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఎదిరమ్మ వీళ్లకు రాంజీ పథకాన్ని రద్దు చేయడం పేదలకు అన్యాయం చేసినట్లేనని ఖానా పూర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాసా మల్ల అశోక్ ప్రకటనలో అన్నారు పేదవాళ్ల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం వీబీజీరామ్‌జీతో భారాన్ని మోపారని,కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మార్పులు తీసుకొచ్చి ఈనెల 1వ తేదీ నుంచి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవిక మిషన్(వీబీజీరామ్‌జీ)న అమల్లోకి తీసుకొచ్చి, ఇప్పటివరకు ఉపాధిహామీ పథకానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అనుసంధానం చేశారు. దీని ద్వారా ప్రతి ఇంటి నిర్మాణానికి ఉపాధిహామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న లబ్ధిదారుడికి 90 రోజుల పని దినాలకు వేతనంగా రూ.27 వేల వరకు కేంద్ర ప్రభుత్వం చెల్లింపులు చేసింది. నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ పథకంలో మార్గదర్శకాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఉపాధి కూలీ పనులను తొలగించింది ఇలాంటి నిర్ణయం వల్ల పేద ప్రజలకు అన్యాయం జరిగే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు

# ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యం

బాసర జోన్ డీఐజీ ఆర్. భా స్కరన్ ఐపీఎస్

సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని నేరాలను ముందస్తుగా అరికట్టాలి

బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, ప్రో-యాక్టివ్ పోలీ సింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగిస్తూ విద్వేష పూరిత ప్రచారాన్ని అరికట్టాలి

ప్రతి ఎస్‌హెచ్ఓ నాయకత్వ లక్షణాలతో పనిచేసి నేరని యంత్రణలో తనదైన ముద్ర వేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి)**ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యమని బాసర జోన్ డిఐజి ఆర్.భాస్కరన్ స్పష్టం చేశారు. శనివారం బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్క రన్ ఐపీఎస్ ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా పో లీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా జిల్లాకు నూతనంగా విచ్చేసిన డీఐజీకి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సాయుధ సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని డీఐ జీ స్వీకరించి, జిల్లాలోని డీ ఎ స్పీలు, సీఐలు, ఎస్ హెచ్ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితు లు, నేర నియంత్రణ చర్యలు, పోలీస్ స్టేషన్ల పనితీ రు, బందోబస్తు నిర్వహణ, గతంలో జరిగిన ముఖ్య సంఘ టనలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పో లీసింగ్ విధానాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భం గా డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో పోలీసుల పనితీరు అభినందనీయంగా ఉందని, ఇదే క్రమశిక్షణ అంకితభా వంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ఒక్క ఎస్ హెచ్ ఓతో ప్రత్యేకంగా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకుంటూ నేరాలను ముందస్తుగా గుర్తించి సమర్థవంతంగా నియంత్రించాలని తెలిపారు. ప్రతి అధికారి బేసిక్ పోలీసింగ్‌తో పాటు విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేలా విధులు నిర్వహించాలని సూ చిం చారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్ ద్వారా సమస్యలు తలెత్తక ముందే చర్యలు చేపట్టాలని, సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగిస్తూ రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారం, విద్వేషపూరిత సందేశాలపై, మత ఘర్షణలు తలెత్తకుండా వెంటనే స్పందించాలని ఆదేశించా రు. ప్రతి ఎస్‌హెచ్ఓ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని తన పరిధిలో నేర నియంత్రణలో ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు. ప్రజలందరితో సమానంగా వ్యవహరిస్తూ వారి సమ స్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పనిచేయాలని అన్నారు. జిల్లా అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి, మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా, ఇతర నేర కార్యకలా పాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. దర్యాప్తు నాణ్యతను మె రుగుపరుస్తూ శాస్త్రీయ, సాం కేతిక ఆధారాలతో కేసుల విచారణ నిర్వహించి నిందితు లకు కోర్టుల్లో శిక్షలు పడేలా దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ విధానాన్ని అమలు చేస్తూ పరిశుభ్రత, క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని తెలిపారు. భవిష్యత్ పోలీసు వ్యవస్థకుది శానిర్దేశం చేసే నాయకత్వల క్షణాలను ప్రతి అధికారి అల వరచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) పి. మౌనిక ఐపీ ఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్వి క్ సాయి కొట్టే ఐపీఎస్, డీ ఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, ఎం. వెంకట నరసయ్య, కమతం ఇంద్రవర్ధన్, పోలీస్ కార్యాల య ఏవో శివకుమార్, సూప రింటెండెంట్లు సులోచన, సం జీవ్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, డీసీఆర్‌బీ, ఐటీ కోర్, క మ్యూనికేషన్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లం ఘించిన వ్యక్తికి రూ.50 వేల జరిమానా

గుడుంబా విక్రయానికి పాల్ప డిన వ్యక్తిపై కఠిన చర్యలు

బైండోవర్‌లో ఉన్నవారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్



**ఇచ్చోడ, జూలై 11, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం జామిడీ గ్రామానికి చెందిన పవర్ రాం జీ (40) గోపీనాథ్ అనే వ్యక్తి అక్రమంగా గుడుంబా వి క్రయించిన కేసులో గతంలో ఆదిలాబాద్ ఇచ్చోడ పోలీస్ స్టే షన్ పరిధిలో బైండోవర్ చేయ బడ్డాడు. అయితే, బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి అదే తరహా నేరానికి పా ల్పడినట్లు గుర్తించిన ఇచ్చోడ పోలీసులు అతనిపై చర్యలు చేపట్టి, బైండోవర్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఇచ్చోడ తహ సీల్దార్ (ఎంఆర్ ఓ) కార్యాలయానికి నివేదిక పంపారు. దీనిపై విచా రణ అనంతరం సంబంధిత నిందితుడికి రూ.50,000 జరిమానా విధించగా, ఆ మొత్తాన్ని చెల్లించినట్లు ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్పి మాట్లాడుతూ, బైండోవర్‌లో ఉన్న వ్యక్తులు నిబంధ నలను తప్పనిసరిగా పాటించాల ని, వాటిని ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడితే జైలు శిక్షతో లేదా భారీ జరిమా నా కూడా విధించబడుతుందని హెచ్చరించారు. ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలి గించే లేదా చట్టవిరుద్ధ కార్యక లాపాలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని సూచించారు.

# 13వ రోజుకు చేరిన సింగరేణి అధికారులరిలే నిరాహార దీక్ష






**శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు కొనసాగిన ఆందోళన.. పలు సంఘాల సంఘీభావం**

**మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట అధికారులు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. పే అప్‌గ్రేడేషన్ ను వెంటనే అమలు చేయడం, పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిలను చెల్లించడం, అధికారుల న్యాయమైన హక్కులను పరిరక్షించడం తదితర డిమాండ్ల సాధన కోసం ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి జీఎం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. 13వ రోజు దీక్షల్లో పి. రామ్ మోహన్ (సీనియర్ సర్వే ఆఫీసర్, ఎస్ఆర్‌పీ ఓసీపీ), గట్టేపల్లి దామోదర్ కుమార్(డి వైఎస్ఈ--ఈ అండ్ ఎం, సీహెచ్‌పీ/ ఎస్ఆర్‌పీ), కె. మోహన్ (ఎస్ఎస్ఈ--ఈ అండ్ ఎం, సీహెచ్‌పీ/ ఎస్ఆర్‌పీ), ఎల్. మహేష్ (యూఎంజీఆర్, ఐకే--1ఏ), ఆర్. రాజేష్ (డిప్యూటీ మేనేజర్, ఐకే--1ఏ), ఎం. మనోజ్ (సీనియర్ యూఎంజీ, ఆర్కే--7 ఇన్‌క్లైన్) పాల్గొన్నారు. ఈ దీక్షకు పలు కార్మిక సంఘాల నాయకులు, వివిధ ప్రజా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం ప్రకటించారు. అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యమానికి మద్దతుగా అన్ని శాఖల అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఐక్యతను చాటాలని సీఎంఓఏఐ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని, అయినప్పటికీ తమ న్యాయమైన హక్కులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేఅప్‌గ్రేడేషన్‌ను తక్షణమే అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీ బకాయిలను విడుదల చేసి అధికారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. "మన ఐక్యతే మన బలం.. మన హక్కుల సాధనే మన లక్ష్యం" అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, తమ డిమాండ్లు నెరవేరే వరకు సింగరేణి వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలను నిరంతరం కొనసాగిస్తామని సీఎంఓఏఐ శ్రీరాంపూర్ ఏరియా నాయకులు స్పష్టం చేశారు.

# ఇంటింటికే వెళ్లి ఓటరు సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు







**మంచిర్యాల,11, జూలై (ప్రజాజ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక అండ్ పురావస్తు శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మంచిర్యాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖలు బీఎల్‌వోలు, బీఎల్ఏలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడంతో పాటు తప్పులు, లోపాలు సరిదిద్దుకునేందుకు ఈ ప్రక్రియను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, బీఎల్‌వోలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి అవసరమైన పత్రాలతో నిర్ణీత గడువులోపు సమర్పించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్‌వోలు, బీఎల్ఏలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ ఎస్ డి కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మీసేవ ప్రతినిధులు



**ఖానాపూర్ జూలై 11 (ప్రజా జ్యోతి )**జిల్లా పర్యటనకు విచ్చేసిన కమిషనర్ను నిర్మల్ ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో ఈ ఎస్ డి (మీసేవ) కమిషనర్ రవికిరణ్, ఐఎఫ్ఎస్ ని తెలంగాణ రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ (టీజీఎంఎఫ్ ) జిల్లా నాయకులు ఏపీ టీ ఆన్లైన్ మీసేవ వి ఎల్ ఈ కామోజి వేణుగోపాల్ టీజీట్స్ మీసేవ వి ఎల్ ఈ అలీంలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ జిల్లాలో మీసేవ సేవల నిర్వహణ, యూరియా బుకింగ్ విధానం, కొత్త కమిషన్ అమలు తదితర అంశాలపై కమిషనర్‌తో చర్చించారు. మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆయన ఆరా తీసి, సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించినట్లు ప్రతినిధులు తెలిపారు.

## వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో మద్యం బాటిల్ దర్శనం.. చర్చనీయాంశమైన ఘటన



**ఆసిఫాబాద్ , జూలై 11** ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో డీకే బ్రాండ్‌కు చెందిన ఖాళీ మద్యం బాటిల్ కనిపించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజలకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మద్యం బాటిల్ కనిపించడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఆసుపత్రి ప్రాంగణంలో ఖాళీ మద్యం బాటిల్ కనిపించగా, అనంతరం అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులు కూడా దానిని గమనించారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత, భద్రతా నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆ బాటిల్ ఆసుపత్రి ప్రాంగణంలోకి ఎలా వచ్చింది? ఎవరైనా మద్యం సేవించి అక్కడే పడేశారా? లేక ఆసుపత్రి ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కావాలనే ఉంచారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులతో రోగుల రద్దీ పెరుగుతున్న తరుణంలో ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. ఒకవేళ ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడినట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం కారణమైతే సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే డాక్టర్ : కవ్వంపల్లి

**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బీమా కలిగి ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చెక్కుల పంపి ణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు బీమాసంస్థలు అందించే సాయం కొంత మేరకు ఆర్థిక భరోసానిస్తాయన్నారు. శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ బీమా పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. "ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి పాలసీలు తీసుకోవాలని, నెలకు కొంత మొత్తం కట్టి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా ఉంటోందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వం కలిసి పని చేస్తేనే పేదలకు నిజమైన సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మండల మేనేజర్, సిబ్బందితోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, రావికంటి భాగ్యలక్ష్మి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల భాగ్యలత-నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బూత్ స్థాయి అధికారిపై క్రమశిక్షణా చర్యలు

**బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్.**

**బద్వేలు :** 124-బద్వేల్ (ఎస్సి) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం, పోలింగ్ కేంద్రం నెం. 265, యన్.రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి. గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిగా సర్ -2026 కార్యక్రమంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించబడింది. అనగా, ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేయడం, 2002 నాటికి అర్హులైన వారి వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయించడం, అలాగే వాటిని బూత్ లెవెల్ యాప్‌లో ఆన్‌లైన్ చేయించడం వంటి విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధుల్లో ఎలాంటి మెరుగుదల కనబరచలేదు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా ఎన్నికల అధికారిడ జిల్లా కలెక్టర్, కడప పోలింగ్ కేంద్రం నెం. 265, యన్. రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టి, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అందువల్ల, అందరు బూత్ స్థాయి అధికారులకు తెలియజేయునదేమనగా, భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎవరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, వారి పై సంబంధిత నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.

## నా మొదటి ఆరు నెలల 6లక్షల జీతం.. హరీష్ అన్నకే...!!

**సిద్దిపేట :** సహాయం పొంది మరిచే ఈరోజుల్లో నాకు ఇంజనీరింగ్ సిటు ఇప్పించావు అందుకు నేను మీ ప్రజా సేవలో మీకు తోడువుతా అంటూ రోహిత్ కలిసిన సందర్భం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని ఒక్క సారే ఉద్వేగాన్ని ఇచ్చింది.ఉన్నత చదువుల కోసం తాపత్రయ పడిన యువకుడికి ఇంజనీరింగ్ సిటు ఇప్పిచ్చినందుకు కృతజ్ఞత భావంతో తన మొదటి సంవత్సర ప్యాకేజి లో సగభాగం హరీష్ అన్నకే. సిద్దిపేట సేవా కార్యక్రమాలకు ఉడుత సాయం గా అందించాడు. రోహిత్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్, వనిత కుమారుడు రోహిత్ కు వివిఎస్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అండ్ టెక్నాలజీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ లో సిటు కావాలని గతం లో హరీష్ రావు కలిసి కోరడం తో నాడు తాను ఒక్క ఫోన్ తో సిటు వచ్చింది సిటు ఇప్పించడంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సహాయం ను రోహిత్ గుర్తుంచుకొని ఇంజనీరింగ్ పూర్తి అనంతరం రిగల్ రెక్స్నర్డ్ అమెరికా బహుళ జాతి సంస్థ లో రోహిత్ ఉద్యోగం సాధించాడు. వార్షిక వేతనం రూ 12లక్షలు. దింతో తన చదువు కోసం సహాయాన్ని గుర్తు పెట్టుకొని మాజీ మంత్రి హరీష్ రావు మీద ఉన్న ప్రేమ కృతజ్ఞతభావంతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావును కలిసి తన వార్షిక వేతనం లో సగం రూ 6లక్షలను మీకు..సమాజ సేవ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని విరాళం గా అందించారు. హరీష్ రావు సిద్ధిపేట ప్రజల కోసం చేస్తున్నసామాజిక సేవ లో భాగంగా ఉడతా సాయంగా నిలిచి భాగస్వామ్యం కావాలని తన ఆకాంక్ష అని రోహిత్ పేర్కొన్నారు. రోహిత్ తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం తో హరీష్ రావు ఉద్వేగ భరితుడు అయ్యాడు. యువ ఉద్యోగి రోహిత్ ఉదారత్వ స్వభావాన్ని మెచ్చుకున్నాడు నెటి తర ఉద్యోగులకు ఆదర్శమని స్ఫూర్తిదాయకమని, ఆయనను హరీష్ రావు సన్మానించి అభినందించారు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్ర చికిత్స విజయవంతం.

**అమరావతి, :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముంబయిలో నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతం అయింది.ప్రపంచ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు డా.దిన్షా పార్థీవాలా నేతృత్వంలోని వైద్యుల బృందం పవన్ కల్యాణ్ కుడి భుజానికి సర్జరీ నిర్వహించారు.రొటేటర్ కఫ్ ఇంజ్యూరీతో పాటు, భుజానికి అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటంతో భారీ సర్జరీ చేయాల్సి వచ్చింది, ఈ సర్జరీకి మూడున్నర గంటల సమయం పట్టింది.ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.

## బోటు ప్రమాదంలో తెలుగువారి మృతి సహాయ కార్యక్రమాలకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్:** వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారన్న సమాచారంపై ముఖ్యమంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు.ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు.ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని, ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

## బధిర ఉద్యోగుల సేవాభావం, ప్రతిభకు గుర్తింపు ఇవ్వాలి:

**కరీంనగర్ :** తెలంగాణ ఎన్జీవోల సంఘం అనుబంధ బధిర ఉద్యోగుల రాష్ట్ర సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు కరీంనగర్‌లోని టీఎన్జీవో కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు, బధిర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బధిర ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథి దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "బధిర ఉద్యోగులకు వినికిడిలో మాత్రమే లోపం ఉంటుంది గానీ, సేవాభావం, క్రమశిక్షణ, నిజాయితీ, ప్రతిభలో ఎలాంటి లోపం ఉండదు" అని పేర్కొన్నారు. బధిర ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులు, బదిలీలు తదితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు టీఎన్జీవోల సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా

## బీఎల్ఎలు సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియ నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సూచించారు



**తాండూర్ జూలై 11 ప్రజాజ్యోతి** శనివారం ఆసిఫాబాద్‌లో నిర్వ హించిన బీఎల్ఏల సమావేశానికి వెళ్తున్న క్రమంలో తాండూర్ మండలంలోని ఐబీ సుభద్ర కాలనీలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ నమోదును ఎంపీ వంశీకృష్ణ ఆ కాలనీలో తిరుగుతూ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ పత్రాల నమో దును సమగ్రంగా పరిశీలించాలని, కొత్తగా ఫోటోలు అతికించాల ని తెలిపారు. ఓటరు జాబితాలో పొరపాట్లను సవరించడం, కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ఈ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్లు ఏవైనా సమస్యలు వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకలకు అనుగుణంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదని, ఒక్క అర్హుడు పేరు కూడా ఓటర్ జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించడం మన అందరి బాధ్యతని అన్నారు. విద్యా వంతులు ఎస్ఐఆర్ నమో దుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షు లు రఘునథ్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఈసా, నాయకులు శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## జూలై 18న సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు సమావేశం

బ్రేకింగ్ న్యూస్.....




**మంచిర్యాల, 11,జూలై (ప్రజాజ్యోతి):**సింగరేణి ఉద్యోగులు, కారుణ్య నియామకాల కోసం ఎదు రుచూస్తున్న కుటుంబాల కు శుభవార్త లభించింది. ఈ నెల 18 న సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు సమావేశం నిర్వహించనున్నట్లు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ తెలిపారు.సింగరేణి ఉద్యోగుల సంక్షేమం, కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు అంశాలపై సింగరేణి సీఎండీతో పాటు డైరెక్టర్ (పా)తో ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు ఇటీవల నిర్వహించిన చర్చలు సానుకూలంగా ముగిశాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గతంలో పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, వీలైనంత త్వరగా మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన వారికి కారుణ్య నియామకా లు కల్పించాలని ఐఎన్‌టీయూసీ నిరంతరం యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువస్తోందని డా. జనక్ ప్రసాద్ తెలిపారు.లేనిపక్షంలో కారుణ్య నియామకాల అమలులో జాప్యం జరిగితే న్యాయపరమైన చర్యలు చేపట్టడంతో పాటు బాధిత ఉద్యోగులు, వారి కుటుంబా లకు అండగా నిలుస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, సమావేశం అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని డా. బి. జనక్ ప్రసాద్ తెలిపారు.